బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నాయకులు

గోదావరిఖని, ఫిబ్రవరి 14: రామ గుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధ్యక్షతన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం బీసీ కుల సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. విద్య, ఉద్యోగ రాజకీయాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం నిబంధన ఎత్తివేయాలని బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఇజ్జగిరి భూమయ్య, రెడ్డి భాస్కర్, కనకరాజు, సదానందం, ప్రశాంత్, గూడెల్లి రాంచందర్, ఆరె కటిక కిరణ్, దివాకర్, సారన్న, కొమురయ్య, మందల వెంకటేశ్, పోశం, దండె మల్లేశ్, ఏలేశ్వరం వెంకటేశ్, జక్కుల తిరుపతి, ఉమాశంకర్, గోపు అయిలయ్య యాదవ్, రాజయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చెవేణు, నూతి తిరుపతి, నారాయణదాసు మారుతి, పిల్లి రమేశ్, సట్టు శ్రీనివాస్ ఉన్నారు.

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి

- ఎంసీసీ నిబంధనలు పాటించాలి
- అదనపు కలెక్టర్ దాసరి వేణు

పెద్దపల్లి, ఫిబ్రవరి14: ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు ఎన్నికలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 27న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో శుక్రవారం కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధ్యాయుల కోసం 14పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల కోసం 36 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా నిర్వహించాలన్నారు. ఎంసీసీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ అందించామని, శిక్షణకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, రెండో విడుత శిక్షణకు అందరూ పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో సురేశ్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్, డీఏవో దోమ ఆదిరెడ్డి, జిల్లా అటవీ అధికారి సీహెచ్ శివయ్య, జిల్లా రవాణా శాఖ అధికారి పీ రంగారావు, కలెక్టరేట్ సీ విభాగం సూపరింటెండెంట్ బండి ప్రకాశ్, అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

పెద్దపల్లి, ఫిబ్రవరి14: జిల్లాలో యాసంగి పంటకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని డీఏవో దోమ ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లాకు ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి 1508 మెట్రిక్ టన్నులు రాగా, పెద్దపల్లి రైల్వేస్టేషన్ నుంచి లారీల ద్వారా గోదాంలోకి తరలించే ప్రక్రియను డీఏవో పరిశీలించారు. యాసంగిలో సాగువిస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ప్రణాళికలు తయారు చేశామని చెప్పారు. ఇప్పటి వరకు 30, 201 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరినట్లు వివరించారు. యూరియా కోసం రైతులు అందోలన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

అతిగా వాడితే అగ్గి తెగులు సోకే ప్రమాదం

వరి పంటలో మోతాదుకు మించి యూరియా వాడితే అగ్గి తెగులు సోకే ప్రమాదం ఉందని, రైతులు గమనించాలని డీఏవో సూచించారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలు అందుబాటులోఉండడంతో పాటు సకాలంలో సరఫరా చేసేలా జిల్లా యంత్రాగం కూడా వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ను సంప్రదిస్తున్నదని వివరించారు. ఎటువంటి సమస్యలున్నా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చని సూచించారు.

సీతంపేట నుంచి రంగయ్య పల్లె వెళ్లే దారిలో రహదారికి ఇరువైపులా ఇసుక లారీలు పార్క్ చేయడంతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

రోడ్లపైనే ఇసుక లారీల పార్కింగ్

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు

ముత్తారం, ఫిబ్రవరి 14: ముత్తారం మండలం ఖమ్మంపల్లి, జిల్లెలపల్లి గ్రామాల్లో ఉన్న తాడిచర్ల బ్లాక్-1, 2 క్వారీల నుంచి నిత్యం వందలాది లారీల్లో ఇసుకను తరలిస్తున్నారు. దీంతో ఖమ్మంపల్లి, జిల్లెలపల్లి రహదారిలో రోజూ వందలాది లారీలు వెళ్తుంటాయి. ఇసుక లోడింగ్ చేసే సమయంలో డ్రైవర్లు లారీలను రహదారి ఇరువైపులా ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో వాహనదారుల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఒక్కోసారి రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయడంతో గంటల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి. చుట్టూ భారీ వాహనాలు ఉండడంతో ఎప్పుడేం ప్రమాదం జరుగుతోందనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డుపై నీరు చల్లించండి మహాప్రభో..!

- దుమ్ముధూళితో ఇంట్లో ఉండలేకపోతున్నాం
- రోడ్డుపై మంచం వేసి పడుకొని రంగయ్యపల్లిలో గ్రామస్తుడి నిరసన

రంగయ్యపల్లిలో రోడ్డుపై మంచం వేసుకొని నిరసన తెలుపుతున్న కర్రె రాంచంద్రం

ముత్తారం, ఫిబ్రవరి 14: దుమ్ము, ధూళి లేవకుండా రోడ్డుపై నీరు చల్లించండి మహాప్రభో.. ఇంట్లో ఉండలేకపోతున్నాం.. అంటూ రోడ్డుపై మంచం వేసి పడుకొని ఓ గ్రామస్తుడు వినూత్నంగా నిరసన తెలిపాడు. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రంగయ్యపల్లిలో శుక్రవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. ముత్తారం మండలం ఖమ్మంపల్లి, జిల్లెలపల్లి గ్రామాల్లో తాడిచర్ల బ్లాక్-1, 2 ఇసుక క్వారీ నుంచి నిత్యం వందలాది లారీలతో ఇసుకను తరలిస్తుండడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని రంగయ్యపల్లికి చెందిన కర్రె రాంచంద్రం ఆవేదన చెందాడు. ఈ క్రమంలో శుక్రవారం రోడ్డుపై మంచం వేసుకొని పడుకొని ఇసుక తరలిస్తున్న లారీలను అడ్డుకుని నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా రాంచంద్రం మాట్లాడుతూ, కొద్ది రోజులుగా తాడిచర్ల బ్లాక్-1, 2 ఇసుక క్వారీ నుంచి వందలాది లారీలతో తరలిస్తున్న ఇసుకతో దుమ్ము, ధూళి లేచి తాగే నీరు, తినే అన్నంలో పడుతున్నదని ఆవేదన చెందాడు. శ్వాసకోస ఇబ్బందులు పడుతున్నామని వాపోయాడు. నిత్యం వందలాది లారీలు వెళ్లడంతో రహదారి పూర్తిగా ధ్వంసమైందన్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై నీటిని చల్లించి.. ఇసుక క్వారీలను పూర్తిగా నిలిపివేయాలని కోరాడు.

కుక్కల బెడదను అరికట్టండి

రామగిరి, ఫిబ్రవరి 14: గ్రామంలో కుక్కల బెడదను అరికట్టాలని ముస్త్యాల గ్రామస్తులు కోరారు. ఈమేరకు శుక్రవారం మండల ఎంపీడీవో శైలజారాణికి వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన పిట్టల శంకర్, తొగరి మంగ ఇటీవల కుక్కల దాడికి గురై గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారని, కంది శ్రీనివాస్ అనే రైతుకు చెందిన మూడు బర్రెలు, పిట్టల కుమార్, నరేశ్, సత్తయ్యకు చెందిన దూడలపై దాడి చేసి గాయపరిచాయని వివరించారు. గ్రామంలో దాదాపు 20 కోళ్ల వరకు కుక్కల దాడిలో చనిపోయాయని పేర్కొన్నారు. ఇంట్లో నుంచి గ్రామస్తులు బయటకు రాలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకరి మహేశ్, నీలం శ్రీనివాస్, కంది శ్రీనివాస్, మెరుగు అనిల్, సందీప్, పెనగొండ శేఖర్, సురేశ్ తదితరులున్నారు.

మహిళా సిబ్బందితో సీఎండీ బలరామ్ నాయక్

సింగరేణిలో ముగిసిన సీఎండీ పర్యటన

గోదావరిఖని, ఫిబ్రవరి 14: సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ బెల్లంపల్లి, రామగుండం రీజియన్‌లో మూడు రోజుల పాటు చేపట్టిన కార్మిక చైతన్యయాత్ర పర్యటన శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. బెల్లంపల్లి రీజియన్‌లోని మందమర్రి, శ్రీరాంపూర్, ఆర్జీ-1,2,3 ఏఎల్పీ, భూపాలపల్లి ఏరియాల్లోని మొత్తం 20 గనుల్లో ఎస్టీపీలో వేలాదిమంది కార్మికులతో ముఖాముఖి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో నెంబన్ వన్‌గా నిలవాలని పిలుపునిచ్చారు. నాణ్యతకు మన బొగ్గు చిరునామా కావాలని కార్మికుల్లో చైతన్యం నింపారు. భూగర్భ గనుల్లో మహిళా ఉద్యోగులు సేవలను వినియోగించుకుంటామని, ఓసీ గనుల్లో ఈపీ ఆపరేటర్లుగా అతివలకు అవకాశం ఇస్తామని వెల్లడించారు. ప్రతీ ఉద్యోగి తప్పనిసరిగా 8గంటల పాటు పని చేయాలని స్పష్టం చేయారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

రామగిరి, ఫిబ్రవరి 14: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఏ వెంకన్న డిమాండ్ చేశారు. ఈనెల 20న చేపట్టనున్న చలో హైదరాబాద్ పోస్టర్‌ను శుక్రవారం సెంటినరీకాలనీలో శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు, చంద్రమౌళి, రవి, రాజు నాయక లక్ష్మీ, స్వప్న, స్వామి, రుక్మిణి తదితరులున్నారు.

తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు

పెద్దపల్లి: మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్

పెద్దపల్లి, ఫిబ్రవరి14: రాబోయే వేసవిలో పెద్దపల్లిలో తాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాలన్ని కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎల్ఆర్ఎస్, ట్రేడ్ లైసెన్స్ మేళాను సందర్శించి పలు సూచనలు చేశారు. వంద శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్స్ వసూలు పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ కట్ట శివప్రసాద్, ఏఈ సతీశ్, అధికారులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణపై బల్దియా దృష్టి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 14: నగరంలో నీటి ఎద్దడి నివారణపై బల్దియా ప్రత్యేక దృష్టి సారించింది. కలెక్టర్, రామగుండం ప్రత్యేక అధికారి కోయ శ్రీహర్ష, కమిషనర్ అరుణ శ్రీ ఆదేశాలతో అధికారులు వేసవి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నారు. పైపులైన్ల ద్వారా నీటి సరఫరా లేని ప్రాంతాలపై దృష్టి సారించారు. 15వ ఆర్థిక సంఘం అన్ టైడ్ గ్రాంట్స్ రూ.కోటి కేటాయించగా పైపులైన్ల నిర్మాణం, లీకేజీల మరమ్మతు, పాడైపోయిన బోర్లను ఉపయోగంలోకి తీసుకురావడం తదితర పనులు వేగంగా చేపడుతున్నారు. రామగుండం, పీకే రామయ్య కాలనీ, సప్తగిరికాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఈ పనులను ఇంజినీరింగ్ అధికారులు పరిశీలిస్తున్నారు.

నాలా ఆక్రమణలు తొలగించాలి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 14: నగరంలోని వివిధ ప్రాంతాల్లో గల నాలాలపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం కమిషనర్ (ఎఫ్ఏసీ) జేఅరుణ శ్రీ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు డివిజన్లలో శుక్రవారం ఆమె పర్యటించారు. మార్కండేయ కాలనీలో నాలా ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని గుర్తించారు. వెంటనే ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేసి కియోస్క్‌లు నిర్మించడానికి సప్తగిరి కాలనీ, బస్టాండ్ ప్రాంతాల్లోని ప్రదేశాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలను ఫ్లైయాష్‌తో నింపి చదును చేయించాలని ఎన్టీపీసీ అధికారులను ఆదేశించారు.

11వేజ్ బోర్డు పెన్షన్ అమలు చేయాలి

వినతిపత్రం ఇస్తున్న టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 14 : సింగరేణిలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు 11వేజ్ బోర్డులో పెరిగిన పెన్షన్‌ను వెంటనే అమలు చేయాలని టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి సీఎంపీఎఫ్ కమిషనర్‌ని కోరారు. శుక్రవారం గోదావరిఖనిలోని సీఎంపీఎఫ్ కార్యాలయంలో ఆర్జీ-2ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్‌తో కలిసి సీఎంపీఎఫ్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు బేతి చంద్రయ్య, నరేశ్, శంకర్ ఉన్నారు.

అధ్వానంగా డ్రైనేజీలు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 14: నగరంలోని 9వ డివిజన్ పరిధి జనగామ పరిధి గణేశ్ నగర్‌లో కొద్ది రోజులుగా డ్రైనేజీల్లో పూడికతీయకపోవడంతో చెత్త, చెదారం పేరుకపోయి దుర్వాసన వస్తున్నదని కాలనీవాసులు వాపోతున్నారు. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కాలువల్లో మురుగునీరు నిలిచి దోమలు, ఈగలు వ్యాప్తి చెందడంతో రోగాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.

పది ఫలితాల్లో ప్రథమస్థానంలో ఉండాలి

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 14: పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో పెద్దబొంకూర్ జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు 100 శాతంగా ఉత్తీర్ణత సాధించిడంతో పాటు ఎక్కువ సంఖ్యలో 10 జీపీఏలు సాధించి జిల్లాలోనే ప్రథమస్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని డీఈవో మాధవి సూచించారు. పాఠశాలను శుక్రవార ఆమె సందర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుదర్శన్, మమత, సౌమ్య, వెంకటరమణ, శంకరయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

జ్యోతినగర్, ఫిబ్రవరి 14: ఎన్టీపీసీ పీకే రామయ్యకాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాలను స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ శుక్రవారం సందర్శించారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్మించిన భోజనశాల హల్ వినియోగంలోకి రాకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె ఫోన్‌లో ఎన్టీపీసీ అధికారులతో మాట్లాడి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

గుడిసె దగ్ధం

ముత్తారం, ఫిబ్రవరి 14: పారుపల్లి లో ఎనుగూరి మల్లమ్మకు చెందిన పూరి గుడిసెకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని దగ్ధమైంది. స్థానికుల వివరాల ప్రకారం మల్లమ్మ మధ్యాహ్నం సమయంలో ఇంట్లో భోజనం చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆమె కేకలు వేయడంతో పక్కన ఉన్న ఆమె కొడుకు కుమార్ వచ్చి మల్లమ్మను, గ్యాస్ సిలిండర్‌ను బయటకు తీసుకు రావడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సంఘటనలో ఇంట్లోని నిత్యావసర సరుకులు, బంగారు కమ్మలు, రూ. 8 వేల నగదు, గుర్తింపు కార్డులు పూర్తిగా కాలిపోయాయని బాధితురాలు తెలిపింది. సంఘటన స్థలాన్ని గిర్ధావర్ రాజబాబు పరిశీలించారు.

మేడిపల్లి ఓసీపీ-4 పరిశీలన

గోదావరిఖని, ఫిబ్రవరి 14: రానున్న వేసవి కాలంలో రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు తాగునీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గం కోసం సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ మూసివేసిన మేడిపల్లి ఓసీపీ-4ను శుక్రవారం సందర్శించారు. క్వారీలో స్టోర్ అయిన నీటిని పరిశీలించారు. ఈ నీటిని కాలనీలకు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలో క్వారీలోని నీటిని కాలనీకు సరఫరా చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఇక్కడ ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, అధికారులు వరప్రసాద్, మల్లికార్జున్ యాదవ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
GOLD FINANCE
★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పీఏసీఎస్ పాలకవర్గానికి సన్మానం

మంథని, ఫిబ్రవరి 14: మంథని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గం పదవీ కాలం ముగియనుండడంతో శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శుక్రవారం మంథనిలో సన్మానించారు. పాలకవర్గం సభ్యులు సైతం శ్రీనుబాబును సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీశ్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, గడ్డం పోచం, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీమొండయ్య, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి, నాయకులు చొప్పరి సదానందం, వొడ్నాల శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, పెరవెన లింగయ్య పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఎస్సీ వర్గీకరణ రిపోర్టు

మంథని, ఫిబ్రవరి 14: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ రిపోర్టు పూర్తిగా తప్పుల తడకగా ఉందని మాలల ఐక్యవేదిక సంఘం నాయకులు ఆరోపించారు. ఫిబ్రవరి 14ను సోషల్ జస్టిస్ బ్లాక్ డేగా ప్రకటిస్తూ మాలల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ నివేదిక ప్రతులను మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాల, మాల అనుబంధ కులాలపై వైఖరి మార్చుకొని వెంటనే శాశ్వత పరిష్కారం కోసం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేసేలా కేంద్ర ప్రభుత్వంపై పోరాటం సాగించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు కొవ్వూరి రాజలింగు, బండారి సమ్మయ్య, అప్పాల పోచమల్లయ్య, కొవ్వూరి వేణు ప్రసాద్, బడికెల స్వామి పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్రం

కమాన్‌పూర్, ఫిబ్రవరి 14: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని కార్మికుల హక్కులను హరిస్తున్నదని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు మాతంగి రాయమల్లు, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తూరి సదానందం అన్నారు. ఈ నెల 23న గోదావరిఖనిలో నిర్వహించనున్న ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ కరపత్రాలను కమాన్‌పూర్‌లో శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టీ రత్నకుమారి, హమాలీ కార్మికులు కొలిపాక శంకర్, సాయి కుమార్, రాజయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు అవగాహన

ముత్తారం, ఫిబ్రవరి 14: అడవి శ్రీరాంపూర్ ఎల్లమ్మ గుడి వదంద అడవి శ్రీరాంపూర్, ఓడేడు గ్రామాల గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచ్ కిట్ ఉపయోగాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహర కల్పించారు. కాటమయ్య రక్షణ కవచ్ కిట్‌తో తాడిచెట్టు పైనుంచి పడి శాశ్వత వైకల్యం, మరణించడం లాంటి ప్రమాదాలను నివారించవచ్చని ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఇక్కడ ఎక్సైజ్ ఎస్ ఐ సాయికుమార్, రఘురాం, రాజ్ కుమార్, శ్రీనివాస్, ట్రైనర్స్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

గోదావరిఖని, ఫిబ్రవరి 14: ఆర్జీ-1లోని జీడీకే 11 ఇంక్లైన్‌లో ఏఐటీయూసీ సభ్యత్వ నమోదును ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం శుక్రవారం చేపట్టారు. కార్మిక వర్గం సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏఐటీయూసీకి కార్మికులు సభ్యత్వ నమోదుతో సహకరించాలని కోరారు. ఇక్కడ పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, ఎండీ రియాజ్, సాయికృష్ణ, అంగిడి రమేశ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 14: తుర్కలమద్దికుంటలో ఇటీవల ఎడ్ల రాజిరెడ్డి, చిల్లేటి నారాయణ రెడ్డి మృతి చెందారు. వారి కటుంబసభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. దాసరి వెంట బీఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల రాజయ్య, తంగెళ్ల సంజీవరెడ్డి తదితరులున్నారు.

ఓదెల, ఫిబ్రవరి 14: మడకలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మ్యాడగోని శంకరయ్యగౌడ్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. సుల్తానాబాద్ దవాఖానలో మృతుడి కొడుకు బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, కుటుంబ సభ్యులను రోడ్డు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెల్సుకుని సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, దాసరి ఉష, ఆకుల మహేందర్, గుండేటి ఐలయ్యయాదవ్, ఆళ్ల రాజిరెడ్డి, ఆరెల్లి మొండయ్య కూడా పరామర్శించారు. ఓదెలలో తూడి దేవక్క మృతి చెందగా, ఆ కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉష పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట నాయకులు బీరం రవి, తూడి సురేశ్, రమేశ్, కుమార్, ఓదెలు, రాజయ్య తదితరులు ఉన్నారు.

పుల్వామా అమరులకు నివాళి



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,ఫిబ్రవరి14: పుల్వామా అమరులకు మండలంలోని పలు గ్రామాల్లో నివాళులర్పించారు. ధర్మారంలో లయన్స్ క్లబ్, దొంగతుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్, ఖిలావనపర్తిలో కొవొత్తులతో నివాళులర్పించారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 14: రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై నిందితుడి దాడిని నిరసిస్తూ శుక్రవారం గోదావరిఖని న్యాయవాదులు విధులు బహిష్కరించారు. దీంతో ఆయా కోర్టులలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తౌటం సతీశ్, జవ్వాజీ శ్రీనివాస్, రామటెంకి శ్రీనివాస్, గోశిక శ్రీనివాస్, లింగస్వామి, తదితరులు ఉన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్, ఫిబ్రవరి 14 : రంగారెడ్డి జిల్లా రెండో అదనపు జిల్లా న్యాయమూర్తిపై ఓ నిందితుడు చెప్పుతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది శుక్రవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ న్యాయమూర్తులపై దాడి చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో న్యాయవాదులు, న్యాయమూర్తులు, కోర్టు సిబ్బందిపై దాడులు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చట్టాలతో పాటు న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్‌తో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మా భూములు ఇవ్వం

- తేల్చి చెప్పిన రత్నాపూర్ గ్రామస్తులు
- గ్రామ దేవతలు , తహసీల్దార్‌కు వినతి పత్రాలు

గ్రామ దేవత బొడ్రాయికి వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

రామగిరి, ఫిబ్రవరి 14: ఇండస్ట్రీయల్ పార్కుకు తమ గ్రామ భూములు ఇచ్చేదిలేదని రత్నాపూర్ గ్రామస్తులు తేల్చి చెపారు. శుక్రవారం గ్రామంలో సమావేశయ్యారు. 2008లో అప్పటి ప్రభుత్వం తమ గ్రామంలోని 150 ఎకరాల భూమి తీసుకున్నదని, మళ్లీ ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 250 ఎకరాలు తీసుకోవడానికి నిర్ణయించిందన్నారు. దీనిని తాము వ్యతిరేకి స్తున్నామని, తమ గ్రామ పరిధిలోని మేడిపల్లి శివారు భూములను ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే మా భూముల నుంచి రైల్వే లైన్, గ్యాస్ పైపులైన్, పెద్ద టవర్ల లైన్, ఎల్లంపల్లి పైపులైన్ పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు బలవంతంగా లాక్కో లని చూస్తే ఊరుకునేది లేదని బీజేపీ మండలాధ్యక్షుడు కొండు లక్ష్మణ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్ హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి గ్రామ దేవత బొడ్రాయితోపాటు రామగిరిలో తహసీల్దార్ సుమన్‌కు వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, నాయకులు ధర్మాల రాజ సంపత్, కొవ్వూరి సురేశ్, బొంగురాల రవి, కృష్ణ, వెంకన్న, కృష్ణ మూర్తి, కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలిశీను, ఎరుకలి బక్కయ్య, మేడగొండ మధుకర్, కొంరయ్య, ఓదెలు, శ్రీహరి స్వామి, శ్రీనివాస్, జక్కుల శివ, నార్ల వినోద్, చిన్న రమేశ్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ఓదెల, ఫిబ్రవరి 14: రోడ్డు ప్రమాదాల నివారణకు పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేశ్ ఆధ్వర్యంలో కనగర్తిలో స్పీడ్ బ్రేకర్లు వేయించారు. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట వాహనాలు వేగంగా వెళ్తుండడంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు ఎస్ఐ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎస్ఐ గ్రామంలోని మూలమలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాగి తీగలచోరీ ముఠా అరెస్ట్

రామగిరి ఫిబ్రవరి 14 : కొద్ది రోజులుగా బేగంపేట్, ఆదివారంపేట, సుందిళ్ల, ముస్త్యాల, మంథని మండలం, అంతర్గాం మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైరు అపహరించిన దొంగల ముఠాను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. రత్నాపూర్ గ్రామానికి చెందిన మోటం దేవేందర్, మోటం అజయ్, మోటం రాంబాబు, సజ్జ శిరీష, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన ఇప్ప గంగాధర్, పరతం రాములు తదితరులు ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి రాగితీగ చోరీ చేసి విక్రయిస్తున్నార. తొమ్మిది ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి పగుల గొట్టి అందులోని రాగి తీగ చోరీ చేసినట్లు తెలిపారు. వీరి నుంచి దాదాపు 35 కిలోల కాపర్ వైరు, రెండు బైకులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.